క్లుప్తంగా

శ్రీనివాసుని అలంకరణలో జానకీ వల్లభుడు



తాడిపత్రి అర్బన్: స్థానిక ఆర్వీ స్వామి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శనివారం జానకీ వల్లభుడు శ్రీనివాసుని అలంకరణలో దర్శనమిచ్చాడు. సాయంత్రం 7 గంటలకు వేడుకలు ప్రారంభమై రాత్రి 9గంటలకు ముగిశాయి. ఆర్య వైశ్యులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్యాణ మండపం కమిటీ అధ్యక్షుడు భూమా హరినారాయణ, కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం జగన్ ముస్లింల పక్షపాతి



మాట్లాడుతున్న సున్నీ మసీదు కమిటీ సభ్యులు

గుత్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల పక్షపాతి అని సున్నీ మసీదు కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీఎం బాషా, డాక్టర్ జిలాన్ అన్నారు. గుత్తి ఆర్‌ఎస్‌లోని మెయిన్ బజారులో ఉన్న సున్నీ మసీదులో శనివారం కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం మౌజాన్‌లు, ఇమామ్‌లకు ఆరు మాసాలకు సంబంధించిన గౌరవ వేతనాలు మంజూరు చేసిందన్నారు. కరోనా కాలంలో కూడా ముస్లింలకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారన్నారు. ఐదేళ్ల పాలనలో ముస్లింలకు షాదీ తోఫాతో పాటు మసీదులు, ఈద్గాల నిర్మాణాలు, మరమ్మతులకు సీఎం జగన్ నిధులు మంజూరు చేశారన్నారు. ఈ సారి ముస్లిమ్‌లకు అధికంగా ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారన్నారు. సీఎం జగన్‌కు ముస్లిం సమాజం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సున్నీ మసీదు కమిటీ కార్యదర్శి నబీ రసూల్, కోశాధికారి అబ్దుల్ జబ్బార్, సభ్యులు అక్బర్ సాబ్, మునాఫ్, కరీముల్లా, జిలాన్, మహ్మద్ రెహాన్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

కూటమికి గుణపాఠం చెప్పండి



వీరారెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని ఓడించి గుణపాఠం చెబుదామని, సంక్షేమ పథకాలతో అండగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని వీరారెడ్డిపల్లె, వీరన్నపల్లె గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చంద్రబాబు ఎన్ని పార్టీలతో కలిసొచ్చినా జగన్‌మోహన్ రెడ్డిని ఓడించలేరన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి టీడీపీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతలాయపల్లె గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వీరారెడ్డిపల్లెలో పర్యటిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాడు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, నాయకులు వైఎస్ ఎంపీపీ చెన్నప్ప, కమలపాడు మాజీ సర్పంచు భీమేశ్వర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బయపురెడ్డి, నాగార్జున రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, రామేశ్వర రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అప్పేచర్లలో ప్రచారం నిర్వహించారు. ప్రజలు మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మోసపూరిత హామీలిస్తున్న టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, అప్పేచర్ల బాస్కర్‌రెడ్డి, గరుడశేఖర్‌రెడ్డి, దత్తాత్రేయరెడ్డి, ఆదినారాయణరెడ్డి, నాగేంద్ర, చంద్ర, శేఖర్‌రెడ్డి, తంగి ప్రతాప్, ఏ.తిమ్మాపురం శ్రీధర్, నాగేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



యాడికిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

తాడిపత్రిటౌన్: ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చంద్రబాబు నాయుడు అమలుకు సాధ్యం కాని బూటకపు హామీలు గుప్పిస్తున్నాడని, బాబును నమ్మి మరోసారి మోసపోవద్దని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో రెండోరోజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు కాలనీ వాసులు పూలహారాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలోని ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలిచ్చి నిలువునా మోసం చేసిన సంగతి గుర్తు చేశారు. పేదలకు సంక్షేమ అమలు కావాలంటే మరోసారి జగనన్న సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, ప్రణయ్‌రెడ్డి, శ్రీరాములు, పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్, గడం పరమేష్, గురుశంకర్ పాల్గొన్నారు.

అండగా ఉంటా..

తాడిపత్రి రూరల్: సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పెద్దారెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలోని వడ్లపాలెంలో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలన్నారు. టీడీపీ నాయకుల హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. తాడిపత్రిలో అభివృద్ధికి జేసీ ప్రభాకర్‌రెడ్డి స్వార్థంతో అడ్డుతగులుతున్నాడన్నారు. అంతకుముందు వృద్ధులు, మహిళలు, మైనార్టీ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఆయనకు స్వాగతం పలికారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 60 మంది టీడీపీ నాయకులు

యాడికి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీకి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీకి చెందిన 60 కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీ గూటికి చేరాయి. విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్, సత్యనారాయణ, అశోక్ కుమార్, సుబ్రమణ్యం, నరసింహులు, కరుణాకర్, రంగారావు, పద్మనాభం, చౌడయ్య, మహమ్మద్ ఖాశీం, చింతా గంపన్న, రామచంద్ర, రమణ, గోరంట్ల వెంకటస్వామి, మారరాజు, పురుషోత్తం, నాగప్ప, మాధవ, రంగనాయకులుతో పాటు మరో 40 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, నాయకులు సారెడ్డి రంగస్వామి రెడ్డి, రామాంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్ కుమార్తెలు నైరుతీరెడ్డి, నిషితారెడ్డి

గుంతకల్లు రూరల్/టౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కుమార్తెలు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డి, నిషిత రెడ్డి శనివారం గుంతకల్లు మండలంలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం మండలంలోని కసాపురం, సంగాల, దోసలుడుకి గ్రామాల్లో పర్యటించిన వారు ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా జగనన్నను, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బీవీ మాధవి, వైస్ ఎంపీపీ ప్రభావతి, ఎంపీటీసీలు జ్యోతి, శీలమ్మ, దోసలుడుకి సర్పంచ్ జయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 23వ వార్డులో ఎమ్మెల్యే వైవీఆర్ చిన్న కుమార్తె నిషితారెడ్డితో కలసి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు మైమూన్, నైరుతిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా వైవీఆర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ జమీల్, కౌన్సిలర్ మెహరున్నీసా, కోఆప్షన్‌సభ్యుడు ఫ్లయింగ్‌మాబు, నాయకులు గఫార్, ఖలీల్, నూర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం





ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, మద్దిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

• ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

పుట్లూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని మద్దిపల్లి, నారాయణరెడ్డిపల్లి, సూరేపల్లి, గొల్లపల్లి, అరకటివేముల, ఎ.కొండాపురం గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయని ఘనత ఉన్న నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతో పాటు అర్హతే ప్రమాణికంగా పార్టీలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో సిఫార్సు ఉన్న వారికి మాత్రమే అరకొర సంక్షేమ పథకాలను అందించారని, జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. దళితులు, పేదలంటే చంద్రబాబుకు అసహ్యమని.. అందుకే టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని అవహేళన చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగనన్న కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడానికి వారధిలా పని చేసిన వలంటీర్ల ఆత్మగౌరవం దెబ్బతినేలా విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల ముందు మాయమాటలు చెబుతున్నారన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు పరిమితమైన ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసిన ఘనత జగనన్నదే అని, ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ పాఠశాల్లో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించిన చంద్రబాబు పేదలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన కొనసాగడానికి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ రాఘవరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు నాగభూషణం, మడుగుపల్లి నాగేశ్వరరెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సాయినాథరెడ్డి, కందికాపుల శ్రీధర్ రెడ్డి, దినేష్‌రెడ్డి, శివరామిరెడ్డి, రామాంజులరెడ్డి, విశ్వనాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరి, కేశవనాయుడు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరకటివేములలో 'పల్లె నిద్ర'

మండలంలోని అరకటివేముల ఎస్సీ కాలనీలో శనివారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగడానికి జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి 50 కుటుంబాల చేరిక





ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలోకి చేరిన 6వ వార్డు ప్రజలు. (ఇన్‌సెట్) రాజీనామా చేసిన వలంటీర్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 6వ వార్డు తోలుబొమ్మలాట కాలనీకి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. శనివారం కౌన్సిలర్ దర్గాచెన్నమ్మ, వార్డు ఇన్‌చార్జ్ నాయుడు ఆధ్వర్యంలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వైవీఆర్ కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ఉడదాల హనుమేష్, వసంత్, అశ్వర్థరెడ్డి, జెన్నేమస్తాన్, సీనియర్ నాయకులు యుగంధర్‌రెడ్డి, బావన్న, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి

గుంతకల్లుటౌన్: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేస్తున్న వలంటీర్ల వ్యవస్థ యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని 7వ వార్డుకు చెందిన 20 మంది వలంటీర్లు ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను వార్డు అడ్మిన్ సెక్రటరీకి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్‌ను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. జగనన్నను, వైవీఆర్ అన్నను మరోసారి గెలిపించడానికి తామంతా సిద్ధమని వారు ప్రకటించారు. జగనన్న కోసం ఉద్యోగాలకు రాజీనామా చేసిన వలంటీర్లను ఎమ్మెల్యే వైవీఆర్, కౌన్సిలర్ కె.లింగన్నలు అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్.మోహన్, సీనియర్ నాయకులు మహదేవ్, సాంబ, చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు ఎమ్మెల్యే పర్యటన

పామిడి: ఆదివారం ఉదయం 10 గంటలకు గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పామిడికి రానున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ శనివారం తెలిపారు. స్థానిక బైబిల్‌మిషన్‌లోని చర్చి ఆరాధన ప్రార్థన కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ లతో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అనంతరం 10.30 గంటలకు షాదీఖానాలో నిర్వహించే ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా ఆయన ముస్లిం మైనార్టీలతో సమావేశమవుతారన్నారు. అలాగే టీడీపీ, జనసేన పార్టీల నుంచి ముస్లింలు ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరిక కార్యక్రమం ఉంటుందన్నారు.

నేడు వీరా ప్రచారం

బుక్కరాయసముద్రం: మండలంలోని కేకే అగ్రహారం, సంజీవపురం, బొమ్మలాటపల్లి, గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ముందుగా అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఉదయం 7.30 గంటలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తారన్నారు. 8.00 గంటలకు కేకే అగ్రహారం నుంచి ప్రచారం ప్రారంభిస్తారన్నారు. ప్రచారం ముగిశాక బొమ్మలాటపల్లి గ్రామంలో పల్లె నిద్ర ఉంటుందన్నారు.

సీఎం జగన్‌తోనే ఉపాధి కల్పన

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలువతోనే నిరుద్యోగులకు ఉపాధి కల్పన లభించిందని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పామిడిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకూ ఏ ప్రభుత్వం ఇవ్వనివిధంగా కేవలం ఐదు సంవత్సరాల వ్యవధిలో 2.31 లక్షల శాశ్వత ఉద్యోగాలు కల్పించారన్నారు. ఈ ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అబద్దాల కోరు చంద్రబాబు, జనసేన పవన్, జతకట్టిన బీజేపీని మట్టి కరిపించేందుకు యువత సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, హరినాథ్‌రెడ్డి, వినోద్‌కుమార్, నాగేష్, శివ, షావలి పాల్గొన్నారు.

ఎస్‌కేపీ జీడీసీని సందర్శించిన ఆచార్యులు

గుంతకల్లుటౌన్: స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఆచార్యుల బృందం సందర్శించింది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆదేశాల మేరకు న్యాక్ –ఎ గ్రేడ్ గుర్తింపు కలిగిన ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించాలని యూజీసీకి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎస్కేయూ రిజిస్ట్రార్ పప్రొఫెసర్ జి.లక్ష్మయ్య, కాలేజీ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ రామగోపాల్, కెమిస్ట్రీ ప్రొఫెసర్ వెంకటరమణతో కూడిన బృందం కళాశాలలో బోధనలు, సౌకర్యాలు, కంప్యూటర్, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీ, జిమ్, ఆటస్థలం, పరీక్షల విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తుది నివేదికను యూజీసీకి సమర్పిస్తామన్నారు కళాశాల కోఆర్డినేటర్ రవిశంకర్ శర్మ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

21న కంటి వైద్య శిబిరం

తాడిపత్రి అర్బన్: పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిరామ్ ఐ హాస్పిటల్ వారిచే ఈ నెల 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ స్థానిక పెన్షనర్ భవనంలో శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నా. ఎంప్లాయిస్ హెల్త్‌కార్డు ద్వారా శుక్లం ఆపరేషన్‌ను ఉచితంగా చేయిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి కూడా ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు వారు తెలిపారు.

ఓటుహక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి

యాడికి: ఎన్నికలకు పటిష్ట బందోబస్తు కల్పిస్తున్నామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని యాడికి యూపీఎస్ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని నిట్టూరు, వేములపాడు, చందన గ్రామాల్లోని ప్రధాన రహదారులు, కూడళ్లు, ముఖ్యమైన కాలనీల్లో స్థానిక పోలీసులతో కలసి కవాతు నిర్వహించారు. ప్రశాంత ఎన్నికలకు ప్రజలందరూ సహకరించాలన్నారు. బీఎస్ఎఫ్ డీఎస్పీ చౌదరి, పోలీసులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

పెద్దవడుగూరు: మండలంలోని దిమ్మగుడి గ్రామంలో సూర్యప్రకాష్‌రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి, ఐదు టెట్రా ప్యాకెట్లు, మూడు ఫుల్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

తాడిపత్రి అర్బన్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షేక్ హాజీపీరాను అరెస్టు చేసి, అతడి నుంచి 8 మద్యం బాటిళ్లను శనివారం అర్బన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు.

ఐటీసీ లైజనర్‌కు సన్మానం

గుంతకల్లు రూరల్: విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్న ఐటీసీ లైజనర్ నజీర్‌ను శనివారం గరీబ్ నవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జనతా కర్ఫ్యూ సమయంలో జిల్లాకు చెందిన 52 కుటుంబాలు రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా షరీఫ్‌లో ఇరుక్కున్న సమయంలో వారిని ఇక్కడకు తీసుకురావడానికి నజీర్ ఎంతగానో కృషి చేశారన్నారు.

ఎంత మంది కలసి వచ్చినా గెలిచేది జగనే



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

గుత్తి: ఎంత మంది కలిసి వచ్చినా, గుంపులు, గుంపులుగా వచ్చినా నిలిచేది, గెలిచేది సీఎం వైఎస్ జగనే అని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి అన్నారు. గుత్తి ఆర్‌ఎస్‌లోని పార్టీ కార్యాలయం(ఆర్‌కే ఫంక్షన్ హాల్)లో శనివారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గుత్తి మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో శివరామిరెడ్డి మాట్లాడారు. ఒక్క వైఎస్ జగన్‌ను ఓడించడానికి రాష్ట్రంలోని రెండు జాతీయ పార్టీలు, మరో రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు ఏకమైయ్యాయన్నారు. అయినా జగన్‌ను ఓడించడం ఎవరి తరం కాదన్నారు. చంద్రబాబు మొదట జనసేనాని పవన్ కళ్యాణ్‌తో జతకట్టారన్నారు. అనంతరం మోడీ సారథ్యంతో ఉన్న బీజేపీతో జతకట్టారన్నారు. పరోక్షంగా కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ షర్మిలతో కూడా జతకట్టాడన్నారు. ఎంత మందితో జత కట్టినా, కుట్రలు, కుంత్రాలు చేసినా, ఎల్లో మీడియాలో అసత్యాలు రాసినా, చూపించినా ఎవరూ నమ్మరన్నారు. కచ్చితంగా మరోసారి వైఎస్సార్‌సీపీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేష్, పిఠాపురంలో పవన్ కళ్యాణ్, హిందూపురంలో బాలకృష్ణ కూడా గెలవడం సాధ్యం కాదన్నారు. మేము సిద్ధం బస్సు యాత్రలకు వస్తున్న జనాదరణనే ఇందుకు నిదర్శనమన్నారు. గుంతకల్లులో టీడీపీకి అభ్యర్థి లేక పక్క జిల్లా నుంచి అరువు తెచ్చుకున్నారన్నారు. స్థానికేతుడైన గుమ్మనూరు జయరాంను ఓడించడానికి గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ ప్రవీణ్ కుమార్ యాదవ్, కోనా మురళీధర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్లు సుభాష్‌రెడ్డి, రంగస్వామి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్య యాదవ్, మైనార్టీ జిల్లా నాయకుడు మైనుద్దిన్, జీఎం బాషా, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యదర్శులు రాజ్‌కుమార్ రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సీవీ రంగారెడ్డి, కొత్తపేట రాము , కోనా నిషాంత్‌రెడ్డి, షఫి, కౌన్సిలర్లు శివ, ఫరూక్, వరదరాజులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు, ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

• నేటి నుంచి 20 వరకూ అగ్నిమాపక వారోత్సవాలు



మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)

గుంతకల్లు: అసలే వేసవి కాలం.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. గుంతకల్లు ఫైర్‌స్టేషన్‌లో 4500 లీటర్ల సామర్థ్యం కల్గిన రెండు ఫైరింజన్లుతోపాటు బుల్లెట్ ఉన్నాయి. ఈ స్టేషన్ పరిధిలో దాదాపు 50 కి.మీ. విస్తరించి ప్రజలకు సేవలందిస్తుంది. ఈ పరిధిలోని గ్రామాల్లో ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఇక్కడి సిబ్బందే సేవలందిస్తుంటారు.

గత ఏడాది 76 ప్రమాదాలు

గుంతకల్లు ఫైర్‌స్టేషన్ పరిధిలో 2023 ఏప్రిల్ 1 ఈ ఏడాది మార్చి 31 వరకూ 76 అగ్ని ప్రమాదాలు చేటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాల వల్ల రూ.29.88 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని రూ.53.86 లక్షల ఆస్తిని కాపాడగలిగారు. కాగా ఈ పది రోజుల్లోనే దాదాపు 8 అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. గుంతకల్లులో ఈ మూడు రోజుల్లో సరాసరి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మే నెలలో ఉష్ణోగ్రతలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

ఆదివారం నుంచి 20వ తేదీ వరకూ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా అగ్ని ప్రమాదాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, కళాశాలు, సినిమా థియేటర్లు, కార్యాలయాల వద్ద అగ్నిమాపక సిబ్బందిచే ప్రమాదాలు జరిగితే ఎలాంటి నష్టం వాటిల్లుతుంది? వాటి నివారణ మార్గాలను ప్రజలకు డెమో ద్వారా తెలియజేయనున్నారు. ముఖ్యంగా రైతులు పొలాల్లో నిల్వ ఉంచుకున్న గడ్డివాములను ఇతర వాములకు కనీసం 20 అడుగుల దూరం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, గుడిసెల్లో నివాసముండే వారు విద్యుత్ వైర్లు జాయింట్స్ లేకుండా చూసుకుంటే షార్ట్ సర్క్యూట్ నుంచి బయటపడవచ్చన్నారు.

అప్రమత్తంగా ఉంటున్నాం



వేసవి సీజన్ ప్రారంభ కావడంతో 24 గంటలూ అప్రమత్తంగా ఉంటున్నాం. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలి. ప్రమాద సమాచార వివరాలు స్పష్టంగా తెలియజేస్తే త్వరగా ఫైరింజన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుంది.

– ఎస్.అశ్వర్థ, ఏడీఎఫ్ఓ, గుంతకల్లు ఫైర్‌స్టేషన్